


రామం అప్పుడే భోజనము ముగించుకొని బయట వరాండాలో కుర్చీలో కూర్చున్నాడు. అప్పుడే తాణాలో తొమ్మిదిగంటలు కొట్టారు.

ఇంటిపని అంతా అయిన తర్వాత రామం భార్య సీత, రామం కుర్చీదగ్గరకు వచ్చి ఇలా సంభాషణ ప్రారంభించింది.

"ఏమండీ పెద్దవాడికి రెండు రోజులలో స్కూలు జీతం కట్టకపోతే పేరు తీసేస్తారుట. వాడు తనచదువు చెడిపోతుందని ఒకటే గోలపెడ్తున్నాడు" అని అంది.

రామం పెద్దకొడుకు పన్నెండేళ్లవాడు హైస్కూలులో ఫోర్తుఫారం చదువుతున్నాడు. అతని స్కూలుచదువు ప్రతి నెలా ఆగిపోయేటట్లే కనపడుతుంది. భార్య మాటలకు రామం ఏమని సమాధానం చెప్తాడు. 18వ తారీకుకే రామం జీతం అంతా అయిపోయింది. ఇప్పటికే అక్కడా అక్కడా చాలా అప్పులు చేశాడు. ఇప్పుడు మళ్లీ ఎక్కడనుంచి డబ్బు తెస్తాడు?

రామం విద్యాశాఖలో ఒక లోయర్ డివిజను గుమస్తా. అతనికిప్పుడు షుమారు 35 సంవత్సరాలుంటయి. అంచేత అతను దాదాపు పదిసంవత్సరాలు గవర్నమెంటు సర్వీసు చేశాడన్నమాట.

అతనికిప్పుడు జీతం షుమారు తొంభైఏడు రూపాయలు వస్తయి. అతని తండ్రి తాతలు ఏమీ ఆస్తి మిగల్చలా. అతనికి ఇరవయ్యోయేటే వివాహమయింది. ఇప్పటికతనికి నలుగురుపిల్లలు. ఇద్దరు మగపిల్లలూ, ఇద్దరు ఆడపిల్లలున్నూ. పెద్దవాడు ఫోర్తు ఫారము, చిన్నవాడు ఫస్టుఫారము చదువుతున్నారు. పెద్దకూతురుకు ఇంట్లోనే చదువు చెప్తున్నాడు పంతుళ్ళకి జీతాలిచ్చుకోలేక. నాలుగోపిల్ల ఇంకా మాటలలోనే వుంది.

ఆతని అన్ని ఖర్చులూ జీతంలోనే గడవాలి. ఇంటిఅద్దెకే ఇరవై రూపాయలు పోతయి. బియ్యానికి దాదాపు పాతిక, ముప్ఫయి రూపాయలవుతుంటయి. అదీ రేషనుపాపు బియ్యమయితే. ఎవరన్నా చుట్టాలువస్తే బ్లాకుమార్కెటులో బియ్యం కొంటే నలభైరూపాయలదాకా అవుతుంది. ఇంక మిగతా జీతంలో ఇంటి సరుకులు, పాలు, పెరుగు, గుడ్డలు, మంగలి, చాకలి, డాక్టరు ఖర్చులు, అప్పుడప్పుడు తగిలే ప్రయాణపు ఖర్చులు గడవాలి. దరిద్రుడికి అన్నీ అగచాట్లే అన్నట్లు తన కుటుంబములో ఏవరో ఒకరు మంచాన ఉంటూనే ఉంటారు. పిల్లల జీతాలకి పది రూపాయలదాకా అవుతుంది. నెలపొడుగునా అప్పులుచేసి, ఫస్టు తారీకుకి అప్పులు తీర్చబోతే జీతం యేమూలకీ రాదు. ప్రతి నెలా యే ఆరవయ్యో, డెబ్బయ్యో, రూపాయల అప్పు మిగులుతూనే ఉంటుంది.

తను సర్వీసులో చేరినప్పటినుంచీ సుఖం ఎరగడు. తిండీ, గుడ్డా కరువైనయి. ఇంక విశ్రాంతి, వినోదం సంగతి చెప్పేదేమిటి? ఆఫీసుచాకిరి చూద్దామంటే ప్రభుత్వము నలుగురు గుమస్తాలు చేసేపని ఒక్క గుమస్తాచేతే చేయించుకొని, పదిరోజులకి కూడా సరిపోని జీతం ఇస్తుంది. ఈ చాలీచాలని జీతానికితోడు అప్పుడప్పుడు ఆఫీసర్ల చీవాట్లు, జబర్దస్తీలు, సెన్సారులు, బ్లాకుమార్కులూను. ప్రమోషనుమాట అసలు ఎత్తనే అక్కర్లేదు వాళ్ల డిపార్టుమెంటులో. ప్రభుత్వ బడ్జెటుచూస్తే విద్యాశాఖకి ప్రభుత్వము ఎక్కువ ఖర్చుపెడ్తున్నట్లు, తెలుస్తుంది. కాని యెంత డబ్బు బూడిదలోపోసిన పన్నీరవుతున్నదో ప్రభుత్వానికేం తెలుసు?

అతి భారంతో రామం ఈ పది సంవత్సరాలనుంచీ సంసార సాగరంలో ఈదుతున్నాడు. తను సర్వీసులోచేరిన మొదటి రోజులే మంచివనిపిస్తున్నయి — జీతం ముప్ఫయిరూపాయలే అయినా చక్కగా సరిపోయేది. ఇప్పుడు తనజీతం ప్రభుత్వం పెంచినా అది అంకెలలోనే. తను సర్వీసులో చేరిన మొదటి రోజుల్లోలాగ తన జీవితం గడపాలంటే తన జీతం కనీసం మూడురెట్లు పెరగాలి. అది ఇప్పట్లోకాదు గదా, ఎప్పటికీ జరిగేటట్టు కనిపించలేదు రామానికి. పోనీ ప్రభుత్వం బజారు ధరలను అదుపులో పెట్టగలిగిందా అంటే అదీ లేదు.

బ్రిటిషుప్రభుత్వం పోతుంది. స్వరాజ్యం వస్తుంది. ప్రజలు సుఖపడతారు. మన కష్టాలు కాంగ్రెసుప్రభుత్వం గట్టెక్కించక పోదు, అని రామం అపోహపడ్డాడు. కాని 'దూరపుకొండలు నునుపు' అనే సత్యమే

చివరకు నిజమయింది ఆ హూణుల పరిపాలనే నయమనిపించింది అన్ని విషయాలలో బియ్యం రేషనింగు ప్రవేశపెట్టబడింది వాళ్ల హయాంలోనేగా అప్పుడు ఏరోజునా రేషనుషాపులో బియ్యం లేవు అన్నముక్క అతని చెవిని పడనేలేదు మార్కెటు ధరలు పెరిగినకొద్దీ ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంచుకుంటూ వచ్చింది బ్రిటిషు ప్రభుత్వం ఎవరి ఒత్తిడీ లేకుండానే

ఇప్పటికి గత మూడు సంవత్సరాలనుంచి ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం మార్పులేదు కాని మార్కెటుధరలు విపరీతంగా పెరిగిపోయినయ్ ప్రతివస్తువూ కంట్రోలనటంలో ప్రతిదానికి బ్లాక్ మార్కెట్టొకటి యేర్పడింది ప్రభుత్వం ఈ అధికధరలను గమనించటం లేదనా? అయితే కాంగ్రెసు మంత్రులు తమ వేతనాల్ని అయిదువందలనుంచి పదిహేను వందల రూపాయలదాకా పెంచటం దేనికి? అంటే వాళ్ల జీతాలు 3 రెట్లు పెంచుకున్నారన్నమాట ఆ లెక్కనే ప్రభుత్వోద్యోగుల జీతాలు, లేదా కనీసం కరువుభత్యం ఎందుకు పెంచగూడదు? సమాధానం డబ్బు లేదంటాడు ఆర్థికశాఖామాత్యుడు మరి మంత్రుల జీతాలు పెంచటానికి డబ్బెక్కడనుంచి వచ్చిందో హా! దారుణం న్యాయం అందరికీ ఒక్కటి గాదా! అది మనుష్యుల హోదాలనుబట్టి మారుతుంది కాబోలు

రామం పెద్దకుమార్తెకు అయిదారు సంవత్సరాలలో పెండ్లీడు వస్తుంది యే నెల జీతం ఆ నెల చాలక బాగా అవస్థపడుతుంటే వివాహం యేం పెట్టి చేసేటట్లు? ఈ జీతాలకి తోడు ప్రభుత్వోద్యోగులకు ఏ యితర వ్యాపకము ఉండగూడదుట మరేవిధంగానైనా పనిచేసి డబ్బు తీసుకోవాలంటే ముందు ప్రభుత్వం అనుమతి కావాలిట ప్రభుత్వోద్యోగి ఒక పుస్తకం రాశాడనుకోండి ఆ పుస్తకముమీద సర్వహక్కులు అతను ఉంచుకోటానికి వీల్లేదు యేదో కొంత ప్రతిఫలం తీసుకొని తన హక్కులు అమ్మివేయాలి ఆ ప్రతిఫలం తీసుకోటానికి ప్రభుత్వం అనుమతి కావాలి 'అమ్మ పెట్టనూ పెట్టదు అడుక్కోనూ అడుక్కోనివ్వదు' అన్నట్లు ఉంది ప్రభుత్వ విధానం

రామం భార్యమాటలు వింటూ దీర్ఘాలోచనలో పడ్డాడు

భార్య సీత మళ్ళీ మొదలుపెట్టింది

"ఏమండీ చిన్నపిల్లాడికి పదిరోజులనుంచీ ఒకటే విరోచనాలవుతున్నాయండి వాణ్ని డాక్టరుకేమన్నా చూపించేదుందా లేదా? అబ్బబ్బ! ఈ పాడుకాపురం నేను చేయలేనండి ఎన్నాళ్ళండీ ఈ అవస్థ? ఒకనాడా, రెన్నాళ్లా? బ్రతికున్నంత కాలం దరిద్రమే అయితే ఏట్లాగండీ చచ్చేది? పోనీ మీరు చెప్పండి కాపురానికొచ్చిన ఈ పది సంవత్సరాల్లో నా కెన్ని చీరెలు, పిల్లలకెన్ని లాగూ, చొక్కాలు కుట్టించారు చెప్పండి మన పిల్లలు చిరుగుగుడ్డలతో దేవుళ్లాడుతుంటే నా కడుపు తరుక్కుపోతున్నదండి!!"

వీటన్నిటికీ రామం సమాధానం మౌనమే అదే ప్రభుత్వం గుమస్తాలకు నేర్పిన గుణపాఠం

భార్య మళ్లీ మొదలుపెట్టింది

"ఏమండీ ఎన్నన్నా మాట్లాడరేం? బెల్లంకొట్టిన రాయిలా నోరు మూసుక్కుంటే నేనే వాగి వాగి ఊరుకుంటానని కాబోలు మీ ఉద్దేశ్యం!"

"చూశారుగా ఇవ్వాళ మ చెల్లిలి దగ్గరనుంచి వచ్చిన ఉత్తరం వాళ్లబ్బాయి వడుగు చేసుకుంటారుట మనల నందరినీ తప్పకుండా రమ్మని వ్రాసింది మీరు కూడా నాలుగయిదు రోజులు శెలవు పెట్టండి మనమంతా వెళ్ళొద్దాము ఉత్త చేతుల్తో యే ముఖం పెట్టుకొని వెళ్తాము ఒక చిన్న వెండిగ్లాసన్నా కొనుక్కురండి యేమైనా మనం వడుక్కి తప్పకుండా వెళ్లాల్సిందే"

రామం సమాధానంకోసం వెతుకుతున్నాడు అవును మరి తనజీతం దేనికీ చాలటం లేదని తనకుమల్లే తన భార్యకూడా అన్నిటినీ మానుకొని ప్రభుత్వంపోసే గంజినీళ్లతో కాలం వెళ్ళబుచ్చుతుందా? చెల్లెలి కొడుకు వడుక్కి వెళ్లాలని యెవరికుండదు? ఇప్పుడు తన కుటుంబమంతా కదలాలంటే ప్రయాణానికే ఇరవై రూపాయలవుతాయి ఆపైన చిన్న వెండిగ్లాసు పది, పదిహేను రూపాయలు పెడితేగాని రాదు మొత్తం ముప్పదైదు రూపాయలు ఎక్కడ తెచ్చేట్టు? ఇంతలో అతనికి మొన్న నే పత్రికలో పడ్డ ఒక వార్త జ్ఞాపకం వచ్చింది మదరాస్ అసెంబ్లీ మెంబర్లు సమావేశమై పర్మనెంటు నాన్ గజిటెడ్ ఆఫీసర్లు సర్వీసు చేస్తూ చచ్చిపోతే, వారి కుటుంబాలకి వారి వారి కుటుంబాల పరపతిని బట్టి ఒక సంవత్సరం జీతం ఉచితంగా ఇవ్వటానికి తీర్మానించారుట ఆహా! ప్రభుత్వానికి ఎంత ఉదారబుద్ధి? నాన్ గజిటెడ్ ఆఫీసరు బ్రతికుండగా సాధించలేనిది చచ్చిన తర్వాత సాధిస్తాడన్నమాట అంటే ప్రభుత్వోద్దేశ్యం యన్ జి వోలు బ్రతకటంకన్న చావటం మేలనా?"

ఈ వార్తను భార్యకు ఇలా అందచేశాడు రామం

"ఏమే, మొన్న పేపర్లోబడ్డ ఈ వార్త చూశావా? మేము ఉద్యోగంచేస్తూ చేస్తూ చచ్చిపోతే మన కుటుంబాలకి ఉచితంగా ఒక సంవత్సరజీతం ఇస్తారుట చూశావా ప్రభుత్వమువారి దూరాలోచన?"

"ఏడిసినట్టే ఉంది ఆ ఇచ్చేదేదో బ్రతికుండగా ఇస్తే దాంతోనే ఇప్పుడున్న అప్పులన్నీ తీర్చి సుఖంగా ఉంటాముగా?" అని భార్య అంది

"నీ తెలివి మండినట్లే ఉందిలే అప్పు తీర్చినతర్వాత మళ్లీ అప్పు చేయాల్సిందేగా అందుకని అప్పులయినపుడల్లా సంవత్సర జీతాలు ఉచితంగా యివ్వటమే ప్రభుత్వానికి పనా చచ్చిన తర్వాత ఒక్కసారి ఇస్తే ఒక్కసారే ఈ పీడవదిలించుకోవచ్చని ప్రభుత్వం ఊహించింది"

"మరయితే ఆ సదుపాయం కూడా పర్మనెంటు ఉద్యోగులకే నటగా!"

"అవును మరి ప్రతి టెంపరరీ ఉద్యోగికి ఈ సదుపాయం కల్పిస్తే, గవర్నమెంటుదివాలా తీయదూ?"

"అయితే టెంపరరీ ఉద్యోగులకి మాత్రం కుటుంబాలుండవుటండీ? ఆ ఉద్యోగస్థులు టెంపరరీగా ఉద్యోగం చేస్తూ అకస్మాత్తుగా మరణిస్తే, వాళ్ల కుటుంబాలు అడుక్కుతినాల్సిందేనా?"

"ఏడిసినట్టే ఉంది అందుకనీ ప్రతి అర్హమైన వాళ్లకీ డబ్బివ్వటమే మద్రాసు ప్రభుత్వం చాలా తెలివి గలది దాన్ని నడిపేది అతి మేధావంతులు గోపాలకులు దాని ఆర్థిక శాఖామాత్యులు గొడ్లు అరిచినపుడల్లా తిండి పెడితే అవి మాట వింటయ్యా? ఒక డొక్క మాడుతుంటేనే అవి మెదవంచేది ఈ పరమ సత్యమే మన ప్రభుత్వానికి ప్రథమ సూత్రమనుకో"

మళ్లీ భార్య ఈవిధంగా నొక్కి చెప్పింది

"మీ రెన్నైనా చెప్పండి నాకివేమి

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహపుచ్చులు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాట లాగు ఉచితం జి వి రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు) భాస్కరాశ్రమము" గోపాల పురం, తూ గోదావరి

# దేవుడులేని గుడి

(16-వ పేజీ తరువాయి)

న్నాను మీ పెండ్లి న్యాయ విరుద్ధమైంది నావల్ల వీలైనంతవరకు దీన్ని ప్రతిఘటి స్తాను నేను వెళ్తున్నాను

పంతులు పోరా మూర్ఖుడా! తాగిన రొమ్మే గ్రుద్దాడట నీ వంటివా డొకడు!

(తెర)

## 2

[కాలం తరువాత నాలైదు రోజుల్లో ఒకనాటి సాయంత్రం ఆరు గంటలకు

స్థలం అదే పట్టణంలో ఒక మారుమూల వీధిలో ఉన్న చిన్న పెంకుటిల్లులోని హాలు]

మూర్తి (తలుపు కొనుకొని లోపలికి చూస్తూ) అమ్మా! అమ్మా!

ఒకయువతి ప్రవేశిస్తుంది సన్నగా, పొడుగ్గా చూడ ముచ్చటగా ఉంది నిరంతర శ్రమచేత ముఖం వాడిపోయి బట్టలు మాసిపోయివున్నా ఆమె ఆకర్షణీయంగా నే కనపడ్తుంది

మూర్తి నీ పేరు సుగుణ గదమ్మా?

సుగుణ (ఆశ్చర్యంతో) అవును మీ రెవరు? మా తమ్ముడు గేమ్స్‌కు వెళ్లాడు ఒక అరగంట తాళి రండి

మూర్తి మీ తమ్మునితో నాకేం పని లేదమ్మా

సుగుణ మరి నాతో మీకేం పని?

మూర్తి ఆలా తొందరపడ్తా వెందుకమ్మాయీ! కొంచెం నిదానంగా మాట్లాడాలి

సుగుణ సరే! ఆలా చాప మీద కూర్చోండి

మూర్తి (కూర్చుంటూ) నీకు రంగాచారియార్ రోడ్డులోవున్న గ్లాస్ ఫ్యాక్టరి మేనేజర్ కృష్ణయ్య పంతులు అనే ఆయన తెలుసునా?

సుగుణ తెలియకేం? ఆయన నన్ను (తల వంచుకొని) పెండ్లాడబోతున్నారు

మూర్తి (ఉద్రేకంతో) మనస్ఫూర్తిగా ఈ వివాహానికి నీ వొప్పుకొంటున్నావా?

సుగుణ ఏం? ఎందుకలా అడుగుతున్నారు?

మూర్తి అతను వృద్ధుడు

సుగుణ అది నాకు తెలుసు

మూర్తి తెలిసి తెలిసీ నూతపడటమే! నువ్వీ విషయంలో చాలా అనాలోచితంగా ప్రవర్తిస్తున్నావు - ఏవో యితర ప్రయోజనాలకోసం నువ్వొక వృద్ధుణ్ణి పెండ్లాడడంకంటే ఆత్మవంచన మరొకటి ఉండబోదు. ఆ కృష్ణయ్య పంతులు అనే ఆయనకు వయసులో నీకంటె పెద్దయిన కుమారుడున్నాడు వాడొక పెద్ద రౌడీ!

సుగుణ నేను పెండ్లాడబోతున్నది ఆ రౌడీని గాదే! అతని తండ్రిని

మూర్తి కావచ్చు కానీ ఆ రౌడీకి తన తండ్రి వివాహం చేసుకోవడం పూర్తిగా యిష్టం లేదు

సుగుణ ఏం సవతితల్లి బిడ్డలకు ఆస్తి పోతుందనా?

మూర్తి ఛాఛా అటువంటి దేం లేదు అభాగ్యురాలైన ఒక యువతి జీవితం నాశనం కావడం అతడు సహించలేదు కాబట్టి ఈ వివాహం జరగనీయనని పెద్దపట్టు బట్టాడు

సుగుణ అటువంటి జాలిగుండె వాణ్ణి రౌడీ అంటా రేమండీ? అనాథరక్షకుడనండి

మూర్తి అనాథరక్షకుడూ కాడు ఆపద్బాంధవుడూ కాదు అమ్మాయీ! ఇంతకూ నామాట వినవూ?

సుగుణ అయితే ఎంతకూ మీ రెవరో చెప్పరేమండీ?

మూర్తి ఎవరయితే నేం లేమ్మా నేను నీ శ్రేయోభిలాషిని

సుగుణ ఏం శ్రేయోభిలాషులో? తమ్ముగున్నాడు ఈ సంవత్సరమే కాలేజీలో చేరాడు ఇంట్లో ఉన్న వస్తువులన్నింటినీ అమ్మగా ఇంతవరకూ చదువుసాగింది తల్లి పోయి నాలుగేండ్లయింది తండ్రి సన్యాసుల్లో కలిసిపోయాడు ఇట్టిస్థితిలో నే నేం చేయగలను బాబూ! ఎవరు నాకు సహాయం చేస్తారు? చిట్టి చెల్లెలు ఉంది ఆ బిడ్డ పురోవృద్ధి కెవరు పాటుపడతారు? వాళ్లిద్దరికోసం నేను కొంచెం త్యాగంచేయడం మీకు సబబుగా కనిపించడం లేదూ? స్త్రీ అంటే కేవలం బాహ్యభోగాలకోసమే ఉద్భవించిందనా మీ ఉద్దేశం? ఆమెను త్యాగమూర్తి అని ప్రేమస్వరూపిణి అని వేదికలపై కెక్కి ఉపన్యసిస్తారు. పుస్తకాల్లో వ్రాస్తారు

(తల వంచుకొని సుగుణ తమ్ముడు ప్రభాకరం ప్రవేశిస్తాడు చేతిలో బ్యాట్ నిరాడంబరమైన వేషం)

ప్రభా (ఉన్నట్లుండి తల పైకెత్తగా మూర్తి కనబడతాడు ఆశ్చర్యంతో) నమస్కారమండీ అక్కా! ఈయన మా సైకాలజీ లెక్చరర్! చాపమీద కూర్చొన్నా రేమండీ? ఉండండి కుర్చీ తెస్తాను (లోపలికి వెళ్తాడు)

మూర్తి (గందరగోళంగా లేచి) అమ్మా! సెలవు నేను చెప్పవలసింది చెప్పాను (నిష్క్రమిస్తాడు)

ప్రభా (కుర్చీతో ప్రవేశించి) అక్కా! ఆయన ఏడీ?

సుగుణ (నిట్టూర్పు విడిచి) వెళ్లిపోయాడు.

(తెర)

## 3

(కాలం 1949 జూలై 6వ తేదిరాత్రి పది గంటలు స్థలం మూర్తి ఇల్లు హాల్లో కూర్చొని మూర్తి చదువుకుంటూ ఉంటాడు హఠాత్తుగా సుగుణ ప్రవేశిస్తుంది ఊడిపోయిన కేశపాశంతో, వడకుతున్న శరీరంతో ఆమెస్థితి చాలా దుర్భరంగా ఉంది)

సుగుణ మూర్తీ! మూర్తీ! (అతని కాళ్ల వద్ద కూలిపోయి) రక్షించు దుర్మార్గులు నన్ను వెంటాడుతున్నారు

మూర్తి (ఖంగారుతో) ఎవరు వాళ్లు? (ద్వారంవైపు చూస్తాడు ఇద్దరు సన్యాసులు ప్రవేశిస్తారు)

ఒక సన్యాసి· అయ్యా! ఈమెను తక్షణం యింటినుండి వెళ్ళగొట్టండి ఈమె ఖూనీ చేయడానికి ప్రయత్నించింది హంతకి!

మూర్తి· హంతకి! ప్రేమమూర్తి సుగుణ హంతకి! అన్నదమ్ములకోసం, చెల్లెలుకోసం తన సౌఖ్యాల్ని వదలుకొన్న ఈ త్యాగస్వరూపిణి హంతకి! సన్యాసి వెధవల్లారా! వెళ్ళండి బయటికి ఊఁ పొండి (ఇద్దర్నీ మెడబట్టి బయటికి గెంటేస్తాడు తిరిగివచ్చి సుగుణ చేతులు పట్టుకొని) నాకు తెల్లి లేదు వయసులో నువ్వు నాకంటే చిన్నదానివే అయితే నేం! నువ్వు మాతృత్వం కరడుగట్టిన స్త్రీమూర్తివి చెప్పు ఏం జరిగిందో చెప్పు నాన్నే మయినా అన్నాడా?

సుగుణ· వారు నన్నేమీ అనలేదు

---

అక్కర్లేదు మనం మా చెల్లెలి కొడుకు వదుక్క పెండిగ్లాసుతోసహా వెళ్లితీరాల్సిందే" అంటూ చిన్నకూతురు ఏడుపు విని లోపలికి వెళ్లింది

రామం ఒక్క నిట్టూర్పు విడిచి ప్రక్కనేఉన్న మంచముమీదకు చేరాడు రామానికి ఎటుచూసినా అంధకారమే కాని ఈ అంధకారంలో ఒక్క ఆశాకిరణం గోచరించింది-రానున్న ఎన్నికలు ఎన్నికలలో ఏ పక్షం గెలిచినా ఇటువంటి ప్రభుత్వం మాత్రం ఉండదు త్వరలోనే తనకు మంచిరోజులు రాబోతున్నట్టు రామానికి ఆశకలిగింది ★